Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
16-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 122

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 41 దేశాలపై 'ప్రయాణ నిషేధం'!

హెచ్%-%1బీ నిబంధనలు మరింత కఠినం!

'విదేశీ వ్యవహారాల' కిందకు ఇమ్మిగ్రేషన్ రూల్స్

అమెరికా విదేశాంగ మంత్రి రూబియో ప్రకటన

రాజధాని వాషింగ్టన్ రోడ్లపై గుంతలు, గోడలపై

రాతలు మోదీకి, ప్రపంచ నేతలకు కనిపించొద్దు

అందుకే నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం: ట్రంప్

2లో

## హిందీ నేర్చుకోవాలని ఎవరినీ బలవంతపెట్టలేదు!

బేగంపేట రైల్వే స్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, అధికారులు

ఎన్నికల్లో లబ్ధికి భాష, డీ లిమిటేషన్ పేరుతో స్టాలిన్ దుష్ప్రచారం

జనగణనే జరగలేదు.. సీట్లు ఎలా తగ్గుతాయి?: కిషన్‌రెడ్డి

బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల పరిశీలన

డీఎంకేపై తమిళుల్లో అసంతృప్తి.. అందుకే డ్రామాలు: బండి

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి: లక్ష్మణ్



హైదరాబాద్,:తెలంగాణ, తమిళనాడుల్లో ఏ ఒక్క వ్యక్తినీ హిందీ నేర్చుకోవాలని బలవంతపెట్టలేదని.. తమిళనాడు ఎన్నికల్లో భాగంగానే భాష పేరుతో, డీలిమిటేషన్ పేరుతో స్టాలిన్.. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా బేగంపేట రైల్వేస్టేషన్‌లో కొనసాగుతున్న పునరాభివృద్ధి పనులను శనివారం కిషన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో

2లో

## అస్సాంలో అశాంతికి కాంగ్రెసే కారణం

ప్రధాని మోదీ హయాంలో శాంతి, అభివృద్ధి

హోం మంత్రి అమిత్ షా వెల్లడి

దెర్‌గావ్‌జ్వాల్: అస్సాంలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, మౌలిక వనరులను అభివృద్ధి చేసింది ప్రధాని మోదీయేనని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించిందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో శాంతి నెలకొనకుండా అడ్డుకున్నాయని



2లో

## సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఊరుకోం.. తోడ్క తీస్తాం..

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజా జీవితంలో ఉన్నామని ఓపిక పడుతున్నాం.. లేదంటే ఒక్కడూ బయట తిరగలేడు
- జర్నలిస్టులు ఎవరో మీడియా సంఘాలు జాబితా ఇవ్వండి..
- అలాగాకుండా జర్నలిస్టు ముసుగు వేసుకుని వస్తే బట్టలూడదీసి కొడతాం
- కోర్టుకు వెళ్లినా బెయిల్ రాకుండా చట్టాన్ని సవరిస్తాం
- డ్రగ్స్ విక్రయించేవారిని వదిలేది లేదు.. వారి ఇళ్లకు కరెంటు, నీళ్లు కట్ చేస్తాం
- విద్యార్థులు స్కూళ్లలో డ్రగ్స్ వాడితే యాజమాన్యాలదే బాధ్యత
- నగరం లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటికి తరలిస్తామని వెల్లడి

హైదరాబాద్: "సోషల్ మీడియాలో భాష చూడండి. కుటుంబ సభ్యులు, ఆడబిడ్డల మీద ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెడుతున్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కదా అని ఓపిక పడుతున్నాం. లేదంటే ఒక్కడు కూడా బయట తిరగలేడు. హద్దు దాటితే ఊరుకోబోం. మీడియా మిత్రులు, మీడియా సంఘాలు.. మీరైనా చెప్పండి. జర్నలిస్టులు ఎవరో మీరే జాబితా ఇవ్వండి. జాబితాలో లేనివాడు జర్నలిస్టు కాడు. జర్నలిస్టు కానోడిని క్రిమినల్‌గానే చూస్తాం. క్రిమినల్స్‌కు ఎట్లా జవాబు చెప్పాల్నో అట్లానే చెప్తాం. జర్నలిస్టు ముసుగేసుకుని వస్తే.. ముసుగుతీసి ఒక్కొక్కడిని బట్టలూడదీసి కొడతాం, తోడ్కలు తీస్తా.." అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను సీఎం కుర్చీలో ఉన్నానని, అందువల్ల ఊరుకుంటానని అనుకుంటున్నారని.. కానీ ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రస గానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "నేనూ మనిషినే.. చీమూనెత్తురు ఉన్నాయి. నన్ను తిట్టిన తిట్లకు మీపేరు పెట్టుకుని చూడండి. నేను ఓపికతో ఉన్నా.. కేసీఆర్ మీ పిల్లలకు బుద్ధిచెప్పు.. హద్దు దాటితే, మాటజారితే అనుభవిస్తరు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. కోర్టుకు పోతే బెయిల్ వస్తుందని అనుకుంటున్నారు. అవసరమైతే చట్టాన్ని సవరిస్తాం. ఇకపై ఇలా పోస్టులు చేస్తే ఉప్పు పాతరేస్తం. చట్టపరిధిలో అన్ని చర్యలు ఉంటాయి. సోషల్ మీడియాపై చర్చ పెట్టండి. పరిష్కారం చూపకపోతే సమాజం దెబ్బతింటుంది. దీనిపై చట్టం చేద్దాం. ఇది నా ఒక్కరి వేదన కాదు.. అందరి ఆవేదన.

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

సభలో మంత్రి ఉత్తమ్ పచ్చి అబద్ధాలు

మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత హరీశ్

హైదరాబాద్ :కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ ఆరోపించారు. "నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణకు 299 టీఎంసీల వాటా వచ్చింది. రాష్ట్రంలో 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి తెలంగాణకు ఆ మేరకే తాత్కాలికంగా కేటాయించారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దే" అన్నారు. అసెంబ్లీ లాబీలో



## 'రాయలసీమ'పై కేంద్రం కొరడా



డీపీఆర్ తయారీ ముసుగులో నిర్మాణ పనులు చేస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదుపై తీవ్ర చర్యలు

డీపీఆర్ కోసం చేపట్టిన తాత్కాలిక నిర్మాణాలను తొలగించాలని ఏపీకి ఆదేశం

తవ్వకాలను పూడ్చి సైట్ పూర్వస్థితినిపునరుద్ధరించాలని సూచన

ఇది తమ ప్రభుత్వ విజయమేనన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో ఏపీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను ఉల్లంఘించి డీపీఆర్ తయారీ ముసుగులో ఏపీ ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగిస్తోందని అందిన ఫిర్యాదులపై కేంద్ర పర్యావరణ,

## ఎట్టెట్టా.. గ్రహణాలు తారుమారు!

భూమికి చంద్రగ్రహణమే

కానీ.. 'బ్లూ ఘోస్ట్'కు

సూర్యగ్రహణం

శనివారం వేకువజామున

రోదసిలో ఘటన



2లో

## సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఊరుకోం.. తోడ్కతీస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

స్వీయ నియంత్రణతోపాటు రాజ్యాంగ నియంత్రణ ఉండాలి. ఒకరోజు దీనిపై చర్చ పెట్టాలి. సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో కులగణనను 1931 తర్వాత ఇప్పుడు మేమే చేశాం. ఈ సర్వేలో 96.9 శాతం మంది పాల్గొన్నారు. మిగతావారి కోసం మరో అవకాశం ఇచ్చాం. కానీ బీఆర్ఎస్ వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ కుటుంబం మొత్తం అబద్ధాలతోనే బతుకుతున్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకే కులగణనపై అబద్ధాలు మాట్లాడుతున్నారు. అబద్ధాలపై జీఎస్టీ లేదని ఇష్టమున్నట్టు అబద్ధాలు ఆడుతారా? ప్రధాని మోదీకి చెప్పి అబద్ధాల మీద కూడా ట్యాక్స్ వేయించాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డిని కోరుతున్నాను. మేం తెలంగాణ సంస్కృతిని గౌరవించాం. తెలంగాణ తల్లిని సచివాలయం లోపల ప్రతిష్టించాం. నామీద అన్ని వర్గాలకు కోపం ఉందని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు, రైతులకు, యువతకు 15 నెలల్లోనే ఎన్నో చేశాం. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే కార్యక్రమం చేపట్టాం. రైతులకు రుణమాఫీ, రూ.500 బోనస్ ఇస్తున్నాం. యువతకు ఉద్యోగాలిస్తున్నాం. గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి, పోస్టులు భర్తీ చేస్తున్నాం. నామీద ఎందుకు కోపం ఉంటుంది హైదరాబాద్ నగరంలో ప్రతిరోజు 1,600 కొత్త వాహనాలు వస్తున్నాయి. ఇంటికి నాలుగు వాహనాలు ఉంటున్నాయి. దీనితో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ఎన్ని ఫ్లైఓవర్లు కట్టినా, కొత్త రోడ్లు వేసినా పరిస్థితిలో మార్పు రాదు. ప్రజా రవాణాను పెంచుతున్నాం. కాలుష్యం నుంచి హైదరాబాద్‌ను కాపాడాలి. మరో ఢిల్లీ కాకుండా చూడాలి. నగరంలోని 3 వేల డీజిల్ ఆర్టీసీ బస్సులను గ్రామాలకు పంపి.. ఇక్కడ ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తం. 15ఏళ్లు పైబడిన వాహనాలను నగరంలోకి అనుమతించం.

## అస్సాంలో అశాంతికి కాంగ్రెసే కారణం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఆరోపించారు. అప్పట్లో రాష్ట్రానికి ఎటువంటి గ్రాంట్లు అందకపోవడంతో ఆందోళనలు, హింసాత్మక కార్యక్రమాలకు, వెనుకబాటుకు మారుపేరుగా మారిందని విమర్శించారు. శనివారం మంత్రి అమిత్ షా గోలాఘాట్ జిల్లా దెర్‌గావ్‌లోని లచిత్ బార్‌ఫుకాన్ పోలీస్ అకాడెమీ పునరుద్ధరణ మొదటి దశ పనులను ప్రారంభించడంతోపాటు రెండో దశ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'అస్సాంలో 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో గత పదేళ్లుగా రాష్ట్రంలో శాంతి నెలకొంది. ఆందోళనలు, హింస, వేర్పాటువాదానికి పేరున్న అస్సాంలో నేడు రూ.27 వేల కోట్లకు పైగా పెట్టుబడితో అత్యాధునిక సెమీ కండక్టర్ పరిశ్రమ నడుస్తోంది. ఇది అస్సాం భవిష్యత్తునే మార్చనుంది'అని అన్నారు. ఇటీవల ముగిసిన అడ్వాంటేజ్ అస్సాం 2.0లో మరో రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయి. ఇవి ఏర్పాటైతే యువతకు ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి'అని మంత్రి చెప్పారు. మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లతో ఉన్న సరిహద్దు వివాదాలను పరిష్కరించామన్నారు. విద్యార్థిగా ఉండగా అస్సాంకు వచ్చినప్పుడు జరిగిన పరిణామాలను ఆయన గుర్తు చేసుకుంటూ.. 'అప్పట్లో కాంగ్రెస్ నేత హితేశ్వర్ సైకియా సీఎంగా ఉండేవారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. అరెస్టయిన వారిలో నేనూ ఉన్నా. అస్సాం జైలులో వారం పాటు నన్ను ఉంచారు'అని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ హయాంతో, ఇప్పటి బీజేపీ పాలనతో పోల్చుకుంటే అస్సాంలో గుర్తు పట్టలేనన్ని మార్పులు సంభవించాయన్నారు. వచ్చే ఐదేళ్లలో లచిత్ బార్‌ఫుకాన్ పోలీస్ అకాడెమీ దేశంలోనే అగ్రగామిగా మారనుందని చెప్పారు. అనంతరం అమిత్ షా మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో అస్సాం రైఫిల్స్ క్యాంప్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మిజోరంలో అభివృద్ధి పనుల పురోగతిపై స్వయంగా ప్రధాని మోదీయే సమీక్ష చేస్తున్నారని ఆయన అన్నారు. అస్సాం రైఫిల్స్ క్యాంప్‌ను ఐజ్వాల్ వెలుపలికి మార్చడం కీలక పరిణామంగా పేర్కొన్నారు. మిజో ప్రజల అభీష్టానికి అనుగుణంగా కేంద్రం పనిచేస్తుందనడానికి ఇదే ఉదాహరణ అని ఆయన తెలిపారు. 2014కు పూర్వం ప్రధానమంత్రులంతా కలిసి ఈశాన్య రాష్ట్రాలకు వచ్చింది 21 సార్లు మాత్రమే రాగా, ప్రధాని మోదీ ఈ ప్రాంతంలో 78 పర్యాయాలు పర్యటించారని అమిత్ షా చెప్పారు.

## ఎట్టెట్టా.. గ్రహణాలు తారుమారు!

న్యూఢిల్లీ, మార్చి 15: సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి అడ్డుగా ఉంది కనుక భూమి నీడ చంద్రుడిపై పడి.. సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించింది. కానీ...'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుడిపై ఉంది. సూర్యుడికి భూమి అడ్డుగా రావడంతో ల్యాండరుకు సూర్యగ్రహణ దర్శన భాగ్యం కలిగింది. ఏదైనా చూసే చూపును బట్టి ఉంటుంది. దృష్టికోణాన్ని బట్టి ఉంటుంది గ్రహణం! అమెరికా కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున 2.25 గంటలకు సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి రావడంతో.. చంద్ర గ్రహణం ఏర్పడింది. చంద్రుడిపైనున్న 'బ్లూ ఘోస్ట్' లూనార్ ల్యాండర్.. చంద్రుడికి, సూర్యుడికి మధ్య భూమి రావడంతో ఏర్పడ్డ సంపూర్ణ సూర్య గ్రహణ దృశ్యాలను చిత్రీకరించింది. అయితే.. చంద్రుడి నుంచి కనిపించే సూర్య గ్రహణాన్ని చిత్రీకరించడం ఇది మొదటిసారి కాదు. 1967లో 'సర్వేయర్-3' లూనార్ మిషన్ కూడా అనేక చిత్రాలను భూమికి పంపింది. కాగా.. తాజా చంద్ర గ్రహణం అమెరికా, ఆఫ్రికా, న్యూజిల్యాండ్, రష్యా, ఐరోపా దేశాల్లో కనిపించింది.

## 'రాయలసీమ'పై కేంద్రం కొరడా

(మొదటి పేజీ తరువాయి)

అటవీ మంత్రిత్వ శాఖ తీవ్ర చర్యలకు ఉపక్రమించింది. డీపీఆర్ తయారీ కోసం చేపట్టిన తాత్కాలిక నిర్మాణాలన్నింటినీ తొలగించాల్సిందేనని, ఎక్కడైనా తవ్వకాలు జరిపితే వాటినీ పూడ్చివేయాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మిత స్థలాన్ని దాని వాస్తవ పూర్వస్థితికి పునరుద్ధరించిన తర్వాతే పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత నెల 27న రాయలసీమ ప్రాజెక్టుపై వచ్చిన ఫిర్యాదుపై చర్చించి కేంద్ర నిపుణుల మదింపు కమిటీ ఈ మేరకు ప్రభుత్వానికి అదనపు మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రాజెక్టుకి పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో, డీపీఆర్ తయారీకి సంబంధించిన పనులు మినహా ఇతర ఏ చర్యలు ప్రాజెక్టు సైట్‌లో చేపట్టలేదని పేర్కొంటూ అఫిడవిట్ రూపంలో స్వీయధ్రువీకరణ సమర్పించాలని స్పష్టంచేసింది. సైట్ పునరుద్ధరణకు తీసుకున్న చర్యలను ఫొటోలు, ఇతర ఆధారాలతో సహా సమర్పించాలని, ఇందుకు వాడిన పద్ధతులను, గడువులనూ తెలపాలని ఆదేశించింది. అఫిడవిట్‌లో అవాస్తవాలను పొందుపరిస్తే జల, వాయు, పర్యావరణ చట్టాల కింద సంబంధిత అధికారులు శిక్షార్హులవుతారని హెచ్చరించింది. ప్రాంతీయ అధికారి, కేంద్ర జలసంఘం, జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా ప్రాజెక్టు సైట్‌ను తనిఖీ చేశాక ఈ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరింది. డీపీఆర్ తయారీ ముసుగులో పర్యావరణానికి ఏదైనా హానీ చేసినట్టు తనిఖీల్లో గుర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని చెప్పింది.

## కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడితే ఉత్తమ్ పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. పీజేఆర్ తప్ప తెలంగాణ కాంగ్రెస్ నాయకులెవరూ పోతిరెడ్డిపాడును వ్యతిరేకించలేదని అన్నారు. 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేశామని, మంత్రి పదవులు వదులుకున్నామని ప్రస్తావించారు. ఉత్తమ్ చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారన్నారు. సెక్షన్ 3ని సాధించింది కేసీఆరేనని, 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద స్టే తెచ్చింది బీఆర్ఎస్ అన్నారు. ప్రస్తుతం నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెసేనని ఆరోపించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మంకి నీళ్లు వస్తున్నాయని చెప్పారు. ఉత్తమ్ హుజూర్‌నగర్‌కి అన్యాయం చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారన్నారు.

# 41 దేశాలపై ట్రంప్ 'ప్రయాణ నిషేధం'!



అనేక దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశాన్ని ట్రంప్ ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనికి సంబంధించిన ఒక అంతర్గత మెమో తాజాగా వెలుగు చూసింది. అయితే ఈ జాబితా తాత్కాలికమేనని, విదేశాంగ మంత్రి రూబియో ఆమోదం తర్వాత దీనిలో మార్పుచేర్పులకు అవకాశం ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని అమెరికా ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వివరించారు. ఆ మెమోలో ఉన్న సమాచారం ప్రకారం... ట్రావెల్ బ్యాన్ విధించాలని భావిస్తున్న 41 దేశాలను మూడు కేటగిరీలుగా విభజించారు. మొదటి విభాగంలో ఉన్న పది దేశాలకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేస్తారు. ఈ జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, క్యూబా, ఇరాన్, లిబియా, ఉత్తర కొరియా, సోమాలియా, సూడాన్, సిరియా, వెనిజులా, యెమన్ ఉన్నాయి. ఇక రెండో విభాగంలోని ఐదు దేశాల వారికి పాక్షిక వీసా సస్పెన్షన్ అమలు చేస్తారు. పర్యాటక, విద్యార్థి, మరికొన్ని వీసాల జారీపై దీని ప్రభావం ఉంటుంది. ఈ జాబితాలో ఎరిత్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ ఉన్నాయి. అలాగే మూడో విభాగంలో ఉన్న 26 దేశాలు నిర్ణీత కాలవ్యవధిలోగా అమెరికా సూచించిన సమస్యలను పరిష్కరించుకోకపోతే వాటి పౌరులకు వీసాల జారీని పాక్షికంగా నిలిపివేస్తారు. ఈ జాబితాలో పాకిస్థాన్, భూటాన్, కాంబోడియా, చాద్, గాంబియా, వనవాటు తదితర దేశాలు ఉన్నాయి. తనపై క్రిమినల్ కేసులు పెట్టిన వారందరి పేర్లు బయటపెడతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శప?థం చేశారు. తన రాజకీయ ప్రత్యర్థులంతా జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. శుక్రవారం అమెరికా న్యాయశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అవినీతిపరులు, నమ్మకద్రోహులను తమ ప్రభుత్వం నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. వారి దారుణమైన నేరాలు, తీవ్రమైన దుష్ప్రవర్తన గురించి ప్రజలకు తెలిసేలా వారి చర్యలను బట్టబయలు చేస్తామన్నారు. 2021లో అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా దళాల ఉపసంహరణ దేశ చరిత్రలోనే అత్యంత అవమానకరమైన క్షణంగా ఆయన అభివర్ణించారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న వ్యక్తులు, బైడెన్ ప్రభుత్వంలోని అధికారులను జైల్లో పెట్టాలని ట్రంప్ వ్యాఖ్యానించారు. బైడెన్ ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా న్యాయశాఖను ఒక ఆయుధంగా వాడుకుందని, న్యాయ శాఖను అన్యాయశాఖగా మార్చిందని ఆరోపించారు. ఆ రోజులు ముగిసి పోయాయని, అవి ఎప్పటికీ తిరిగిరావని పేర్కొన్నారు. అమెరికాలో న్యాయాన్ని పునరుద్ధరించడమే తన ప్రాధాన్యమని ప్రకటించారు. న్యాయశాఖను నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా ఉంచుతామని చెప్పారు. తనకు వ్యతిరేకంగా కేసుల్లో పాల్గొన్న ప్రాసిక్యూటర్లు, అధికారుల పేర్లను ఆయన ప్రస్తావించారు. వారందరినీ పనికిమాలిన జనంగా అభివర్ణించారు. కాగా, అమెరికా అధ్యక్షుడు న్యాయశాఖను సందర్శించడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి.

### సుందర నగరంగా వాషింగ్టన్ డీసీ

వాషింగ్టన్ డీసీలోని రోడ్లపై గుంతలు, గుడారాలు, గోడలపై రాతలు భారత ప్రధాని మోదీకి, ఇతర ప్రపంచ నాయకులకు కనిపించకూడదని భావించానని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మేం మా నగరాన్ని శుభ్రం చేస్తున్నాం. రాజధానిని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే ఇక్కడున్న గుడారాలను తొలగిస్తున్నాం. గోడలపై రాతలను చెరిపివేస్తున్నాం' అని తెలిపారు. రాజధానిని ప్రక్షాళన చేయడంలో వాషింగ్టన్ డీసీ మేయర్ మురియల్ బౌసర్ చక్కటి పనితీరును కనబరిచారని ట్రంప్ ప్రశంసించారు. 'స్టేట్ డిపార్ట్‌మెంట్ ఎదురుగా చాలా గుడారాలు ఉన్నాయని చెప్పిన వెంటనే వాటిని తొలగించారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకొనేలాంటి రాజధానిని మేం కోరుకుంటున్నాం' అని ఆయన స్పష్టం చేశారు. 'భారత ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, యూకే ప్రధాని వీరంతా ఇటీవల నన్ను కలవడానికి అమెరికా వచ్చారు. ఆ సమయంలో వాషింగ్టన్‌లో రోడ్లపై గుంతలు, గోడలపై రాతలు, గుడారాలు, విరిగిన బ్యారికేడ్లు వారికి కనిపించడం నాకు ఇష్టం లేదు. అందుకే అవేమీ లేకుండా నగరాన్ని సుందరంగా మార్చేశాం. రాజధానిని నేరరహితంగా మార్చనున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

# హిందీ నేర్చుకోవాలని ఎవరినీ బలవంతపెట్టలేదు!

(మొదటిపేజీ తరువాయి)

అన్ని ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు. తమిళనాడులో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగానే ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్పడుతున్నారని విమర్శించారు. సీఎంగా స్టాలిన్ ఐదేళ్లు ఏం చేశారో చెప్పాలని నిలదీ?శారు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు కాబట్టే... భాష పేరుతో, డీలిమిటేషన్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తమిళనాడులో త్రిభాష విధానం కొత్తది కాదని, గత యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా ఇదే విధానం ఉందన్నారు. నూతన విద్యావిధానం వచ్చాక మాతృభాషలోనే ఉన్నత విద్యకు ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. 'ఇంత వరకు జనాభా గణనే పూర్తికాలేదు. డీలిమిటేషన్ ప్రకారం సీట్లు తగ్గుతాయని ఎలా చెప్పగలరు? దక్షిణ భారతదేశంలో గతంలో లాగా ప్రజలను రెచ్చగొడితే ప్రజలు ఊరుకోరు. చైతన్యవంతమయ్యారు. తమిళభాషలో తీసిన సినిమాలను హిందీలోకి డబ్బింగ్ చేసి వేల కోట్లు సంపాదిస్తున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### విమానాశ్రయాల్లా రైల్వే స్టేషన్లు

కేంద్రం అధునికీకరించబోయే రైల్వే స్టేషన్లన్నీ ఎయిర్‌పోర్టుల్లా అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. బేగంపేట రైల్వేస్టేషన్‌ను మహిళా లోకానికి అంకితమివ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఈ రైల్వే స్టేషన్‌లో సెక్యూరిటీ గార్డుల నుంచి అధికారుల వరకు అందరూ మహిళా ఉద్యోగులే ఉంటారని తెలిపారు. రూ.26 కోట్లతో తొలివిడత చేపట్టిన పనులు 90 శాతం పూర్తయ్యాయని, రూ.12 కోట్లతో రెండో విడత పనులను చేపడతామన్నారు. తెలంగాణలో ఈ సంవత్సరం రూ.5,337 కోట్లతో ఆధునీకీకరణ, రూ.39,300 కోట్లతో రైల్వేల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ తొలివిడత ఆధునీకీకరణ పనులు రూ.715 కోట్లతో వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. నాంపల్లి రైల్వేస్టేషన్ పనులు రూ.327 కోట్లతో ప్రారంభమయ్యాయని తెలిపారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ అప్రోచ్ రోడ్డుపై నిర్ణయం తీసుకుంటే పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. నగరంపై భారం పడకుండా చర్లపల్లి నుంచి రైళ్లను పడపాలనే ప్రణాళికలు ఉన్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు కిషన్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యంపై గట్టిగా నిలదీయాలని చెప్పారు. శనివారం రాత్రి దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లో బీజేపీ ఎమ్మెల్యేలతో కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎవరెవరు ఏయే విషయంపై మాట్లాడాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. తమిళనాడులో డీఎంకేపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. అందుకే నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి కేంద్రం అన్యాయం చేయనుందని డ్రామాలు మొదలుపెట్టారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాటాడారు. సమస్యలతో సతమతమవుతున్న తమిళులు డీఎంకే ప్రభుత్వంపై కసితో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ విషయానికొస్తే.. తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ ఆ పార్టీ పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు.

# 15 చెంపదెబ్బలు కొట్టారు

బెంగళూరు, మార్చి 15: తాను అమాయకురాలినని, తనను తప్పుడు కేసులో ఇరికించారంటూ సినీనటి రన్యారావు డీఆర్ఐ(డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజన్స్) అధికారులకు లేఖ రాశారు. బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన ఆమె ఈనెల 5వ తేదీన చేతితో రాసిన ఐదు పేజీల లేఖను ఆ తర్వాతి రోజు జైలు అధికారుల ద్వారా డీఆర్ఐ అదనపు డీజీకి పంపారు. హర్షవర్ధిని రన్య(33)గా ఆ లేఖలో తనను తాను ఆమె పరిచయం చేసుకున్నారు. తన భర్త జతిన్ హుక్కేరి అని తెలిపారు. 'విమానంలో నన్ను అదుపులోకి తీసుకున్నారు. వివరణ ఇచ్చే అవకాశం కూడా నాకు కల్పించకుండానే అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకునే, కోర్టులో ప్రవేశపెట్టే సమయాల్లో కనీసం 10 నుంచి 15 సార్లు అధికారులు నన్ను చెంపదెబ్బలు కొట్టారు. వారిని నేను గుర్తుపట్టగలను. నా తండ్రి పాత్ర ఏమీ లేకపోయినా.. అధికారులు తయారు చేసిన పత్రాలపై నేను సంతకం చేయకుంటే గనుక నా తండ్రి పేరు, ఆయన ఎవరనేది బహిర్గతం చేస్తామని ఒక అధికారి నన్ను బెదిరించారు. తీవ్ర ఒత్తిడి, భౌతిక దాడి నేపథ్యంలో టైప్ చేసిన 50%-%60 పేజీలతోపాటు సుమారు 40 తెల్ల కాగితాలపైనా సంతకాలు చేశాను. డీఆర్ఐ కస్టడీలో నన్ను సరిగా నిద్ర పోనీయలేదు. ఆహారం కూడా ఇవ్వలేదు. అధికారులు ప్రకటించినట్టు మహజర్ తీసుకోలేదు. నన్ను సోదా చేయనూ లేదు. ఏమీ స్వాధీనమూ చేసుకోలేదు. కొందరు ఢిల్లీ అధికారులు ఇతర ప్రయాణికులను కాపాడేందుకు నన్ను ఇరికించాలనుకొంటున్నారు. నన్ను అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి కోర్టులో ప్రవేశపట్టే వరకు రికార్డు చేసిన ఏ వాంగ్మూలంపైనా ఆధారపడొద్దని అభ్యర్థిస్తున్నాను' అని ఆ లేఖలో రన్యారావు పేర్కొన్నారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మద్దూర్, నారాయణపేట (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రాల్లో శనివారం రోజు భాష్యం గ్రామర్ స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. కలెక్టర్ గా విద్యాశ్రీ, డీఈవోగా జయశ్రీ, ఎంఈఓగా శృతి, మేనేజింగ్ డైరెక్టర్ గా వంశీ తేజ, కరస్పాండెంట్ గా అక్షర, ప్రిన్సిపల్ గా నివేదిత ,వైస్ ప్రిన్సిపాల్ గా రిషివాణి,హరి, శివాని ఇరువురు ఉపాధ్యాయుగా విద్యను బోధిస్తూ ఆకర్షణీయంగా ఉన్నారు. తమ తోటి విద్యార్థులకు విద్యను సంపూర్ణంగా వివరించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందని కరస్పాండెంట్ పి . కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ మరియు తోటి ఉపాధ్యాయులు అలాగే



విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల రాంచంద్రయ్య దశదిన కర్మకు హాజరైన రాష్ట్ర కమిటీ

**జనగామ, మార్చి 15(క్రైమ్ మిర్రర్):** భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరవనిత తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు కీ.శే.చిట్యాల రాంచంద్రయ్య దశదిన కర్మకు శనివారం హాజరై నివాళులు అర్పించిన నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉల్లెంగల యాదగిరి, జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్నాటి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్,జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజు, కాప్ర మండల అధ్యక్షులు పోలాస సాయికుమార్,పటాన్ చెరువు నియోజకవర్గ అధ్యక్షులు కె.రవి , జి.విష్ణు,కె.రాంబాబు ,రాంచంద్ర గూడెం యామంకి వెంకటేష్, భూపాలపల్లి నాయకులు చంద్రగిరి శంకర్ మరియు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ రజక సంఘాల నాయకులు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని గాని పార్టీ నాయకులు గానీ తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెప్తామని బి ఆర్ ఎస్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వారి సూచన మేరకు జేఏసీ వెంకన్న,రామచర్ల నర్సింగ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను వ్యర్థం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ని అనుచిత వ్యాఖ్యలతో అవమానపరిచే విధంగా కేసీఆర్ చావును కోరుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలతో తెలంగాణ ఆస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కేసీఆర్ మరణాన్ని కోరుకునే విధంగా చేస్తున్న కామెంట్లకు నిరసనగా భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం కోసం హార్నిశలు తపించి రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని తులనాడే విధంగా మాట్లాడడం అవమానకరమని ముఖ్యమంత్రి మాటలను తెలంగాణ సమాజం సహించదని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలన ఉండాలే తప్ప ఈ విధంగా వ్యక్తిగత దూషణలతో రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా దిష్టిబొంగ దగ్ధం చేయనికుండా అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా చిన్న తోపులాట జరిగింది. ఆ తర్వాత టిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచి కత్తిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్, రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, జగదీష్ గౌడ్, మురుగేష్, రాము యాదవ్, ఉస్మాన్, భాగ్యానందరావు, చిన్న యాదవ్, నర్సింగ్ రావు, బైరు అనిల్, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాములు, శోభ,రాధిక, ఉపేందర్, బాబురావు, శివ గౌడ్, సాయి గౌడ్, మల్లేష్ యాదవ్, శంకర్, సుమన్, నవాబ్, మారుతి, సంతోష్ గుప్తా, మురళి నాయుడు, సంతోష్ నాయుడు, గడ్డమీది రాజు, శ్రీనివాస్ రెడ్డి, రమ, శ్రీలత, హంస వేణి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభలకు దాన్యాదివాసం

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో నూతన ధ్వజ సంభ నిర్మాణ పూజ కార్యక్రమాలు రెండవ రోజు ఘనంగా నిర్వహిస్తున్నారు గ్రామ ప్రజలు వారి వారి ఇండ్ల నుండి మహిళలు 5 కిలోల బియ్యము, ఐదు రకాల స్వీట్లు 116 రూపాయలు ధ్వజస్తంభాలకు ధాన్యాధివాసం చేశారు అనంతరం శివాలయంలో భక్తులు తమ ఇంటి నుండి మహిళలు 5 కిలోల బియ్యం ఐదు రకాల స్వీట్లు 116 రూపాయలు తీసుకువచ్చి ధ్వజస్తంభాలకు ధాన్యాదివాసం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఓట్ల కోసం మిమ్మల్ని మోసం చేశారు

**ప్రభుత్వంతో మాట్లాడి తమకు న్యాయం చేయండి**

**:మధుయాష్కీగౌడ్ తో బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీ వాసూలు**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్:** జీవో నె%శీ%.118 పేరిట పనికిరాని కాగితాన్ని చేతులో పెట్టి బి.యన్.రెడ్డి నగర్ వాసులను మోసం చేశారని, ఇప్పటికీ అదే జీవోను ఇప్పిస్తామంటూ మోసపు మాటలు చెప్పటం విడ్డూరంగా ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్ -3 లోని హెచ్ఎండిఏ పార్క్, బి.యన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద పార్కును సందర్శించారు. మార్నింగ్ వాకర్స్ ను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జీవో నె%శీ%.118 ద్వారా తాము మోసపోయామని, భూ ఆక్రమణదారులలాగా చూపిస్తూ గత ప్రభుత్వం, అప్పటి ప్రజాప్రతినిధులు మాకు కన్వీనియన్స్ డీడ్ ను అందజేశారన్నారు. భవనాల రెగ్యులరైజేషన్ అని చెప్పి, ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేశారని, మా భవనాలకు విలువ లేకుండా పోయిందని, లోన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారసులకు ఆ ఆస్తిని బదలాయింపునకు కూడా వీలు లేకుండా ఉందన్నారు. మాకొద్దు ఈ తప్పుల తడక కన్వీనియన్స్ డీడ్ అని నినదించారు. నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ నుంచి తొలగించేలా ప్రభుత్వంతో మాట్లాడాలని మధుయాష్కీని కాలనీ వాసులు కోరారు. తమ సమస్య పరిష్కరిస్తే మధు యాష్కీ ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ భూ అక్రమణా దారుల్లాగా పేర్కొంటూ అప్పటి సీఎం ఫోటోలు పెట్టి కన్వియన్స్ డీడ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. చట్టపకారం అది ఎక్కడా చెల్లదు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హడావుడిగా జీవో నె%శీ%.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జీ వో ద్వారా మళ్లీ కన్వినియెన్స్ డీడ్ లు ఇప్పిస్తానని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మంత్రి, కలెక్టరుతో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మలాగా మాజీ సీఎం ఫోటో తో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా, మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని, సీఎంను కలిసే కంటే ముందే కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దామని అన్నారు. కొందరు నాయకుల్లాగా పలుమార్లు సీఎంను, మంత్రిని కలిసి కేవలం ఫోటోలు దిగి



ప్రచారం చేసుకోవడం తనకు ఇష్టం ఉండదని, పరిష్కార దిశ గా ఈ విషయంపై కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**పార్కులు రోజు తెరుచుకుని ఉంటాయి కళ్ళు తెరిచి చూడండి**

బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ -3 కాలనీలో హెచ్ఎండిఏ నిర్మించిన పార్కును, బి.ఎన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద ఉన్న పార్కును మధుయాష్కీ సందర్శించారు. పార్కులను ప్రజలు వినియోగించుకుంటున్న తీరును తెలుసుకున్నారు. తాళాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారా ? అని అడగగా, అలా ఏమీ లేదని, రోజూ పార్కుల్లో వాకింగ్ చేసుకుంటున్నట్లు వివరించారు. పార్కులను తెరవడం లేదంటూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండించారు. ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకుంటే ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడడం విడ్డూరం అని మధుయాష్కీ పేర్కొన్నారు. వాటిని అధికారికంగా ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సూచన మేరకు మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవం చేసినా, కొంత ఆలస్యమైనా, ప్రజల వినియోగానికి ఎక్కడ ఇబ్బందులు లేవని, పార్కుల్లో స్వేచ్ఛగా ప్రజలు రోజూ వినియోగించుకున్నారన్నారు. పార్కుల్లో ప్రజలు వాకింగ్ చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కళ్ళు తెరిచి చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుట%శీ% సదాశివుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, ఆయా డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నేత గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్ పటేల్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేవీయన్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, స్వర్ణ మాధవి, వింజమూరి శ్రావణ్ రెడ్డి, కోటగిరి శ్రీనివాస్ , గుర్రం చంద్రశేఖర్ గారు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, ధనరాజ్, ప్రదీప్ రెడ్డి గారు, దామోదర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలోఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం



**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 15(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాలను నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ అధ్యక్షత ధర్నా కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా సుర్వి యాదయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపుర్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. తదనంతరం కోతులపురం గ్రామంలో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లుకు అరువురాలైన నోముల శివాని భర్త సుకుమార్ కి గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రం అందజేసి ఇపుడు ఇండ్లు కట్టుకోవడానికి అధికారులను కలువగ మి యొక్క ఇండ్లు రద్దు చేశారు అని చెపుతున్నారు కావున మండలంలో నిజమైన అరుపులకు ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందిస్తూ లేని యెడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయి అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి , జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, శివరాత్రి విద్య సాగర్, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, తిరుమలేశ్, వీరమాళ్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య, వడ్డేపల్లి గాలయ్యా, శ్రీనివాస్, రాసల వెంకటేష్, యువజన నాయకులు రాచకొండ గిరి, జక్కిడి యాదిరెడ్డి, బోయ శ్రీరాములు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పగిల్ల శ్రీకాంత్ ,బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్, నోముల సుకుమార్, ఏర్పుల లింగస్వామి గుండు లింగన్న గౌడ్ సుర్వి లింగస్వామి మహేందర్, చిలివెరు శంకర్, సిరిపంగి గలయ్య, ఎల్లయ్య, పక్కిర్, తదితరలున్నారు.

## కృష్ణయ్య నివాళులర్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు అయితపాగ కృష్ణయ్య శనివారం మృతిచెందారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామానికి వెళ్లి కృష్ణయ్య మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిడ్జింత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్

**మద్దూర్, నారాయణపేట (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నారాయణ పేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండల పరిధిలోని కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా...? లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖా ముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాద్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాలన్నారు.అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమే ఉపాద్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి,ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్ , విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్,%ఖ%. శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి శాపం కాదు కోటి మనుషుల మానవత్వంతో ఆదరించాలి

**పెద్ద అంబర్ పేట్, మార్చి 15(క్రైమ్ మిర్రర్):** పెద్ద అంబర్ పేటలో 525 కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి, పురపాలిక కమిషనర్ రవీందర్ రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ విద్యావతి విజేందర్రెడ్డి, రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవితో కలిసి నిత్యవసర సరుకులు అందజేస్తున్న ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ లెప్రసీ విభాగం రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, పెద్ద అంబర్పేట్ లో జరిగిన కార్యక్రమంలో నిత్యావసర సరుకులు అందుకున్న లబ్ధిదారులు పెద్ద అంబర్ పేట: కుష్టు వ్యాధి శాపము, పాపము కాదని, వారిని తోటి మనుషుల్లా మానవత్వంతో ఆదరించాలని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి కోరారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేటలో రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ లెప్రసీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, పురపాలిక కమిషనర్ రవీందర్ రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ విద్యావతి విజయేందర్ రెడ్డి లతో కలిసి హైదరాబాదు మహానగరంలోని 13 కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీలకు చెందిన 525 కుటుంబాలకు రూ. 8 లక్షలు విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లు, నూతన వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, మనలాగే మన పొరుగు వారిని ఆదరించాలని, సంపాదించిన దాంట్లో కొంత ఆపన్నులకు అందించాలని రిలయబుల్ ట్రస్టును స్థాపించి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

ఆదివారం

16-3-2025


పాలకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోదీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది.




# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ ప్రభావం

## కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## మాంద్యం నుంచి ఒడ్డున పడే చర్యలు శూన్యం

**పా**లకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోదీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు మొదలుకుని జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5శాతం మేర నిరుద్యో గం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు

తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు.ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి.సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి.

# విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది.



కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్ధికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా

పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్దం కావాలి.

# జట్టు గెలుపు కోసం ఎత్తులు వేయడంలో దిట్ట

## రోహిత్ శర్మ అరుదైనా నాయకుడు

## విజయాల కోసం సొంత రికార్డులకు దూరం




**రో**హిత్ శర్మ కెప్టెన్సీలో అత్యధిక విజయాలు సాధించిన ఘనత ఉంది. 2023లో ప్రపంచకప్ కూడా చేతిదాకా వచ్చి పోయింది. అదొక్కటే రోహిత్ కెప్టెన్సీలో జరిగిన పొరపాటుగా చూడాలి. దాదాపు ఆడిన ప్రతి మ్యాచ్‌లో పట్టుదలగా ఆడి జట్టును గెలిపించడంలో రోహిత్ దిట్ట. ధోనీ తరవాత అత్యధిక సకస్సెస్ రేట్ అతనిదే. కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ ఘనతలు పరిశీలిస్తే... ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, 2023 వన్డే ప్రపంచకప్ రన్నరప్ వంటివి ప్రధానంగా చెప్పుకోవాలి. టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన 55 మ్యాచ్‌ల్లో 41 గెలిచాడు. రోహిత్ విజయాల శాతం 75.92. సక్సెస్ రేటులో కోహ్లీ, ధోనీ కంటే ముందున్నాడు. ఒకే సైకిల్‌లో ఆసియాకప్ , టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెరీర్‌లో ఏ బ్యాటర్‌కు సాధ్యం కానివిధంగా మూడు వన్డే డబుల్ సెంచరీలు చేసిన రోహిత్ కెప్టెన్‌గా పూర్తిగా జట్టుకు అంకితమయ్యాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో అతడు గణాంకాలను పట్టించుకోకుండా విజయం కోసమే ఆడటం మొదలుపెట్టాడు. ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసి.. ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం అతడి నైజం. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్‌లో అతడు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు 40ల్లో వికెట్ సమర్పించుకొన్నాడు. అయినా.. ఒక శతకం, రెండు అర్ధశతకాలు వచ్చాయంటే ఏ స్థాయిలో ఆడాడో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో ఏకంగా 597 పరుగులు చేశాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ÷నైల్స్‌లో తన వైఖరికి పూర్తి విరుద్ధంగా 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. ఓపిగ్గా పిచ్‌పై ఎక్కువ సేపు ఉండేందుకు యత్నించాడు. ఇక తాను ఫామ్‌లో లేనని.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్ట్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగి బెంచ్‌పై కూర్చోవడం రోహిత్‌కే చెల్లింది. అదే హిట్‌మ్యాన్ దుబాయ్‌లో జరిగిన ఫైనల్స్‌లో నిలబడి విజయం అందించాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్‌కప్.. ఛాంపియన్స్ ట్రోఫీ.. మూడు మెగా టోర్నీల్లో కలిపి భారత్‌కు ఒక్కటే ఓటమి..! వరుసగా మూడుసార్లు ÷నైల్స్‌కు చేర్చడమే కాదు.. అందులో రెండుసార్లు జట్టుకు టైటిల్స్‌ను అందించడం అంటే సామాన్యం కాదు. భారత క్రికెట్ కెప్టెన్సీలో సరికొత్త ప్రమాణాలను రోహిత్ పరిచయం చేశాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో వ్యూహాల విషయంలో భారత జట్టు మిగిలిన టీమ్‌లకు అందనంత దూరంలో ఉంది. మైదానంలో ఏం చేయాలి.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరి పాత్ర ఏమిటీ అనే దానిపై సభ్యులకు క్లారిటీ ఉంటుంది. ప్రస్తుత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్‌ను పైకి తేవడం.. రాహుల్‌ను ఫినిషర్‌గా దింపడం వంటివి దీనిలో భాగమే. వ్యక్తిగత గణాంకాలకు దూరంగా ఉంటూ విజయాలను అందించే విషయంలో మిగిలిన ఆటగాళ్లకు రోహిత్ ఆదర్శంగా నిలిచాడు. ఆ తర్వాత నుంచే టీమ్ ఇండియాలో 'సెల్ఫ్‌లెస్' ప్లే వైఖరి మెరుగుపడింది. ఈ సిరీస్‌లో శ్రేయస్, కేఎల్ రాహుల్, అక్షర్, హార్దిక్ బ్యాటింగ్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించింది. జట్టులో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని మాజీ కెప్టెన్ కోహ్లీ పెంచాడు. అలానే సెల్ఫ్‌లెస్' ఆటను రోహిత్ ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ తన సహచరులను సంపూర్ణంగా నమ్ముతాడు. వారిపై వచ్చే విమర్శలు పట్టించుకోడు. దీనికితోడు వారు ఫామ్ విషయంలో ఇబ్బందుల్లో ఉంటే తగినన్ని అవకాశాలు ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. ముఖ్యంగా గిల్ వంటి యువ ఆటగాడు ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నా.. అతడి స్థానాన్ని మార్చలేదు. షమీ వంటి సీనియర్ గాయం నుంచి కోలుకొని బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ ఆడేందుకు జట్టులోకి రావాలని యత్నించినా.. రోహిత్ అంగీకరించలేదు. అతడు పూర్తిగా కోలుకోకుండా వచ్చి గాయం తిరగబెట్టడం తనకు ఇష్టం లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఫలితంగా షమీ పూర్తిగా కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడి విజేతగా నిలవగలిగాడు.రోహిత్ గంటలకొద్దీ ప్రత్యర్థి ఆటగాళ్ల వీడియోలు చూస్తూ గడుపుతాడు. వారి లోపాలు.. బలహీనతల ఆధారంగా తన వ్యూహరచనకు పదును పెట్టుకొంటాడు. కాకపోతే.. తాను చూసింది.. మనసులో అనుకొంది మొత్తం చెప్పి బౌలర్లను గందరగోళానికి గురిచేయకుండా సూటిగా సుత్తి లేకుండా చెప్పడం రోహిత్ ప్రత్యేకత. రోహిత్ మైదానంలో ఒత్తిడిని కనిపించనీయడు. జట్టు ఓటమి అంచున ఉన్నా.. గెలుపునకు చివరివరకు ప్రయత్నించడం అతడి స్టైల్. 2018 ఆసియాకప్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై చివరి బంతికి జట్టు విజయం సాధించింది. ఇక టీ20 ప్రపంచకప్ ÷నైల్ మ్యాచ్ దీనికి ఉదాహరణ. స్టబ్స్, మిల్లర్, క్లాసన్ నిలకడగా దక్షిణాఫ్రికాను విజయం వైపు నడిపిస్తున్న వేళ హార్దిక్‌ను రంగంలోకి దించి ఫలితం రాబట్టాడు. 15వ ఓవర్ తర్వాత నుంచి మ్యాచ్‌పై పట్టుబిగించి దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో రచిన్-యంగ్ జోడీ బలపడుతున్నవేళ పరిస్థితి చేజారక ముందే.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌ను రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టాడు. మ్యాచ్ మొత్తంలో స్పిన్నర్లతోనే 38 ఓవర్లు వేయించాడు. ఫలితంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ చాలా మందకొడిగా సాగింది. ఇలా వ్యూహాలు పన్నుతూ జట్టుకు విజయాలు అందించడంలో రోహిత్ మేటి అని చెప్పక తప్పదు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా మహనీయుడు కాన్షిరామ్ జయంతి వేడుకలు




గండిపేట్(క్రైం మిర్రర్): మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం అన్నారు. శనివారం రాజేంద్రనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాన్షిరాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిరవ్హించారు. కాన్షిరాం 91వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహనీయుల జయంతుల పవిత్ర మాసంగా మార్చ్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 15న కాన్షిరాం, ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రజలంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోయిల జీవన్‌దాస్, వీర్లపల్లి శ్రీరాములు, వనం నర్సింహ్మామాదిగ, మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్, గోల్కొండ రాజుకుమార్, పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, పచ్చ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, గౌడుగు సంజీవ, వీర్లపల్లి నవీన్, పత్యార నర్సింహ్మా, బండారి సుదర్శన్, గోల్కొండ యాదయ్య, ఎ.బాబురావు, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, ఎడ్లకాడి అనిల్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు 20 వేల కోట్లు కేటాయించాలి

**డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట. రమేష్ డిమాండ్**

**రాష్ట్ర బడ్జెట్ లో యువజన రంగాన్ని విస్మరిస్తే సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం. రౌండ్ టేబుల్ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్ మరియు వక్తల పిలుపు.**




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** మార్చి 19 న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు 20 వేల కోట్లు కేటాయించాలనీ,విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,బడ్జెట్ లో యువజన రంగాన్ని విస్మరిస్తే సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం అన్ని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట. రమేష్,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు విద్యావేత్త ఐవి రమణారావు,జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్ లు తెలిపారు.స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ లో విద్య, యువజన రంగాలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి,యువజన ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత,విద్యార్దులను గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందుతుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని,నిరుద్యోగ భృతి రూ,4000 ఇస్తామని యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి ఆచరణలో విఫలం చెందిందని వారు దుయ్యబట్టారు.ఇప్పటివరకు గత బి. ఆర్.యస్ కేసీఆర్ ప్రభుత్వం హయంలో ఇచ్చిన నోటిఫికేషన్లు కలిపి ఇప్పటివరకు కేవలం సుమారు 55 వేల ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని,నిరుద్యోగ భృతి యూత్ డిక్లరేషన్ అమలుకు నిధులు కేటాచకుండ తాత్సారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది నిరుద్యోగ యువత ఉంటే రాజీవ్ యువ వికాస్ స్కీమ్ కి కేవలం 5 లక్షల మందికి మూడు లక్షలు సహాయం చేయడం సరైంది కాదని,లబ్దిదారుల సంఖ్యను ఇంకా పెంచాలని వారు డిమాండ్ చేశారు.మార్చి 19న రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ కేటాయింపుకు,నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుకు 20 వేల కోట్లు కేటాయించాలనీ,విద్యార్థుల,యువకుల సమస్యల పరిష్కారానికి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉండాలనీ,విద్య,వైద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లేనిపక్షంలో భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం విద్యార్థి,యువజన ప్రజా సంఘాల నాయకులు డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్, యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్,ఏ.ఐ.వై.యఫ్, ఏ.ఐ.యస్.యఫ్ జిల్లా కార్యదర్సులు నల్లభాల.రామకృష్ణ, ఇటికాల.రామకృష్ణ,పి.వై.యల్ జిల్లా నాయకులు రవీందర్, పి.డి.యస్.యు జిల్లా కార్యదర్శులు మస్తాన్,వెంకటేష్,జర్జిరెడ్డి పి.డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు మందా.సురేష్,యన్.యస్.యు.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉదయ్, ఆశిఫ్ లు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి.పద్మ,పి.యన్.యం జిల్లా కార్యదర్శి వేముల. సదానందం,పి. డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు భూక్యా.ఉపేందర్ నాయక్,శీలం.వీరబాబు,కూరపాటి.శ్రీనివాస్,దిండు.మంగపతి,బొడ్డు.మధు,విద్యార్థి, యువజన సంఘల నాయకులు వినోద్,త్రినాధ్, శ్రీకాంత్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాలకు దిక్సూచి కాన్షిరాం డాక్టర్ గ్రీష్మ ఉపేంద్ర బాయి




దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు మాన్యశ్రీ కాన్షీరామ్ దిక్సూచి అని గైనకాలజిస్ట్ గ్రీష్మ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి కొనియాడారు. శనివారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ ( బీఎస్పీ ) పార్టీ వ్యవస్థాపకులు , బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమకారులు దివంగత కాన్షిరామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రాజ్యాధికార సదస్సు లో వారు మాట్లాడుతూ భారత దశంలో బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరం వలే ఈ అంశంలో విజయం సాధించిన మరొక మేధావి, పోరాటయోధుడు కనిపించడు అని కొనియాడారు. బిజెపి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే జాతీయ పార్టీలుగా ఉన్న రాజకీయ రంగంపై బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడమే కాకుండా ఆ పార్టీని దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో అధికారంలో తీసుకువచ్చిన ఘనత , దేశంలోనే అతిపెద్ద మూడవ జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చి పెట్టడం మామూలు విషయం కాదని అని అన్నారు. కాన్సిరాం నిబద్ధత , నిర్విరామ కృషి , పట్టుదల , విశ్వసనీయత , ఒక ఓటు ౦ ఒక నోటు నినాదం , భారతదేశ ముఖచిత్రంపై కాన్షిరాం చెరగని ముద్రతో పాటు భవిష్యత్తు నాయకుల పోరాటాలు, ఉద్యమాలకు ఒక గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే , చత్రపతి సాహు మహారాజ్ , పెరియర్ , రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలతో తీవ్రంగా ప్రభావితుడై బహుజన రాజ్యాధికార లక్ష్యాన్ని నిర్దేశించుకుని , జీవితాంతం తన ఆశ యా సాధనకు కృషి చేస్తూ .... దేశంలోని బహుజన గుండెల్లో చిరస్మరణీయ చిరస్థాయిని ఏర్పరచుకున్నారు అని వివరించారు. అనేక రకాల ఉద్యమాలు రక రకాల పోరాటాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఆయన నిబద్ధత , విశ్వసనీయత, పట్టుదల, దార్శనికత నుంచి స్ఫూర్తితో పాటు పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం అడుగుజాడలలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు ఆయన సూచించిన మేరకు ప్రణాళికలు అదేవిధంగా బాంబ్ సేఫ్ ( ప్లే బ్యాక్ ) పేరుతో ఒక సంస్థను స్థాపించి ,ఉద్యోగ వర్గాలను సన్నధ బహుజన సంఘటిత ఉద్యమాలను నిర్మించారని , చరిత్ర సృష్టించారని , వీటి స్ఫూర్తి ఆధారంగా ఉద్యమ కర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , సమితి ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , కార్యదర్శి స్పందన , అధికార ప్రతినిధి త్రివేణి , సహాయ కార్యదర్శి పి. లక్ష్మి, గౌరవ సలహాదారులు కే. లక్ష్మి , మీడియా ఇన్చార్జి బి. జ్యోతి , జిల్లా నాయకురాలు ఝాన్సీ ,ప్రమీల ,విజయ ,లలిత ,కవిత ,ఉష, దేవి ,పార్వతి ,నాగమణి, రవి ,చంద్రశ్రీ ,పూజశ్రీ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధేశించుకోని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలి

**మణికొండ మున్సిపాలటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి**

గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధేశించుకోని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని మణికొండ మున్సిపాలటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2023%-%2024లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన డి.కృషివంత రామచంద్రవర్మలకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తండ్రి కొండా మాధవరెడ్డి సంస్థ ద్వారా 2500 రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. చదువుతో పాటు అన్ని క్రీడల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ పా%బల% శాలల్లో చదివే విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జై, సిద్ధప్ప, మున్సిపల్ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, జె.సునీత తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా గంజాయి పట్టివేత

- 22 కేజీల గంజాయి పట్టివేత
- నిందితుల వద్ద నుండి రెండు కార్లు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం
- సిఐ మన్మథ కుమార్







**చౌటుప్పల్, మార్చి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి ఎస్‌వోటీ బృందంతో కలిసి చౌటుప్పల పోలీసులు శనివారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎస్‌వోటీ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. ఎస్ఓటీ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రెండు కారు లలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. 1) మొహమ్మద్ ఇమ్రానుద్దీన్, 2) అబ్దుల్ ఆసిఫ్, 3) మోసిన్ ఖాన్, 4) మొహమ్మద్ అమీర్, 5) సయ్యద్ ఇస్మాయిల్ అనే నిందితుల నుండి సుమారు 22 కేజీల గంజాయి, రెండు కారులు, 05 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు గంజాయిని ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుండి హైదరాబాద్ కు రవాణా చేస్తున్నట్లు తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు చౌటుప్పల్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో భువనగిరి ఎస్‌వోటీ పోలీసులు, చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ కనకటి యాదగిరి, చౌటుప్పల్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ లీకేజీతో ఆరుగురికి గాయాలు




గండిపేట్(క్రైం మిర్రర్): నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లోని జీఏఆర్ బహుళ అంతస్తులో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలాన్ని ఏసీపీ రమణగౌడ్ పరిశీలించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీఏఆర్ హెూటల్ నిర్మాణంలో ప్రమాదం సాయంత్రం 5 గంటల సమయంలో జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న హెూటల్‌లో ఒక్కసారిగా గ్యాస్ లీకై ఫోర్స్‌తో రావడంతో కిచెన్‌లో ఆరుగురికి గాయాలైయ్యాయి. శివదుర్గ(24), రాజ్‌కుమార్(22), రిజ్వాన్(18), అనరుద్దీన్ ముజీబ్(31), పుర్ఖాన్ మాలిక్(22), కె.రాజు(30)లు గాయాలకు గురైయ్యారు. గ్యాస్ ప్రెషర్‌తో రావడంత తీవ్ర గాయాలపాలైయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానికులు వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ.....వారి సంక్షేమ పోలీసుల ధ్యేయం...

## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో :ఆదివాసి కుటుంబాల సంక్షేమమే పోలీస్ ధ్యేయంగా వారికి అండగా ఉంటామని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల ) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ మరియు స్లోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా "పోలీస్ మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్ మరియు నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెం లకు చెందిన 365 కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబం కి 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమ పిండి, 2 కిలోల పప్పు ను అందచేశారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉండడం మరియు వారిని విద్య వైద్య సదుపాయాలు అందే విధంగా చేస్తూ వారు ముందుకు వెళ్లే లాగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు. అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గత సంవత్సరంలో ఈ ప్రాంతం వారికీ రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారం భీమిలి ఎస్సై విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారులపైనే బైక్‌లతో స్టంట్స్

## భయం గుప్పిట్లో వాహనాదారులు



గండిపేట్(క్రైం మిర్రర్): ఎప్పుడు రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై యువకులు బైక్ రైడింగ్‌లకు పాలపడుతున్నారు. పక్క నుంచి వెళు న్న వాహనాదారులు భయం గుప్పిట్లో ఉంటూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. శివరాంపల్లి పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 276 వద్ద నుంచి డైరీ ఫామ్‌కు వెళ్లే రహదారిపై మైనర్లు వాహనాలతో స్టంట్స్ వేస్తున్నారు. నాలుగురు మైనర్ బాలురు వాహనాలను తీసుకువచ్చి ఫీట్లు చేసి ఇతర వాహనాదాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి చర్యలు జరుగుతున్నాయని వాహనాదారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి డిఎం హెచ్ ఓ అన్న ప్రసన్న

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోవిద్యార్థులకు కళ్ళద్దాల పంపిణి కార్యక్రమము



ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి యందు విద్యార్థులకు కళ్ళద్దాల పంపిణి కార్యక్రమమును డా. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము ద్వారా వివిధ పాఠశాలలలో విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్న 1660 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1259 మందికి కంటి అద్దాలను సిఫారసు చేయగా మొదటి విడతగా 380 కంటి అద్దాలను అందించడం జరుగుతున్నది. ఈ రోజు నిర్వహించిన పంపిణీ కార్యక్రమములో 30 మంది విద్యార్థులకు కంటి అద్దాలను డా. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ ార్యక్రమములో డా. బి. కిరణ్ కుమారి, ప్రోగ్రామ్ అధికారి (ఆర్.బి.ఎస్.కె), ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గోన్నారు ల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి

# తోలు ఉత్పత్తిదారులను ఆదుకోవాలి

## పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల





క్రైమ్ మిర్రర్, నాంపల్లి: సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పోరు బాటలో భాగంగా శనివారం నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున దళితులు ఎన్నో సంవత్సరాలుగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే 40 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని వారిని కలిసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోలు ఉత్పత్తి ఊనకం దారుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతో శ్రమకోర్చి తోలును సేకరించిన ఉత్పత్తి చేస్తున్న అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి కోసం లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందుల పడుతున్నామని వారు తమ ముందు గోడు వెళ్ళబోసుకున్నారని వివరించారు. ప్రభుత్వాలు మారినప్పుడు అనేక వాగ్దానాలు చేయడం తప్ప దళితులకు తోలు ఉత్పత్తిదారుల పైన కనీసం శ్రద్ధ లేదని అన్నారు. తోలుకు అవసరమైన తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిట్టెంపహాడ్ గ్రామ దళితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. తోలు ఉత్పత్తి కొనసాగించుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తోలు ఉత్పత్తి చేసిన మాకు మార్కెట్ లో కొనుగోలు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం లిడ్ క్యాప్ ద్వారా అవసరమైన యంత్ర పరికరాలను కూడా అందించాలని తెలియజేయడం జరిగింది. ఈనెల 24 ,25 తేదీల్లో నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అదే విధంగా ఈనెల 28 న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రాఘవాచారి, పెరు మాండ్ల కృష్ణ, బుషి పాక సాయిలు,బుషి పాక ముత్తయ్య, బుషి పాక ప్రసాద్ బుషి పాక శ్రీను, రాములు, యాదయ్య , లక్ష్మయ్య, బజారు, పెద్దయ్య , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# నలంద విద్యార్థుల ఎడ్యుకేషనల్ టూర్



చౌటుప్పల్, మార్చి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చరిత్రను అవగాహన చేసుకోవడం కోసం విద్యార్థులకు ఎడ్యుకేషనల్ టూర్లు ఉపయోగపడతాయని నలంద డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ పానుగుల్ల మల్లేశం అన్నారు. నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు "వరంగల్ కు నలంద విద్యార్థుల ఎడ్యుకేషనల్ టూర్" పేరుతో ఎడ్యుకేషనల్ టూర్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశం బస్సులకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వరంగల్ లో ఉన్న వెయ్యి స్తంభాల గుడి, ఖిలా వరంగల్, రామప్ప దేవాలయం, భద్రకాళి టెంపుల్ మొదలైన చారిత్రక కట్టడాలను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు వాట్సాప్, పేస్ బుక్ లకే పరిమితమవున్న సందర్భంలో నలంద విద్యార్థులు మాత్రం వేల సం,, రాల చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచిన చారిత్రక కట్టడాలను సందర్శించడం అభినందనీయమని అన్నారు. కాకతీయుల అద్భుత పాలనకు, వారి కళా నైపుణ్యానికి ఈ కట్టడాలు సజీవ సాక్ష్యం అని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ పేరెన్నిక గన్న రామప్ప దేవాలయం సుందర మనోహరమైన కట్టడం అని అన్నారు. విద్యార్థులు ఇలాంటివి సందర్శించడం ద్వారా చరిత్రను లోతుగా తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతీ కట్టడాన్ని గూర్చి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆ అధ్భుతమైన నిర్మాణాలను తమ చరవాణిలలో బంధించారు. ఈ టూర్ లో కళాశాల డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు కడగంచి రాములు, నాగలక్ష్మి, చంద్రశేఖర్, మహేష్, విజయరాణి, శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట: గోశిక కరుణాకర్





చౌటుప్పల్, మార్చి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బత్తుల దాసు అధ్యక్షతన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న 20 వార్డులలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వార్డులలో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి ఆయా సమస్యల సాధనకై చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలు వంటి స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల సాధనకై పోరాటం చేయాలని అన్నారు. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడం వల్ల ఇంటి పన్ను మాత్రం పదింతలు పెరిగింది తప్ప సమస్యలు మాత్రం అలానే ఉన్నాయని అన్నారు. వెంటనే కాలనీలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, పర్నె ధర్మారెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మోగుదాల రాములు, బొడ్డు అంజిరెడ్డి, బొమ్మకంటి కృష్ణ, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఘనంగా నిర్వహించాలి

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి..క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా**



కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల ఏకశిలా పర్వతంపై కొలువైవున్న శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 30 వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ని శనివారం డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాంబండ ఆలయ కమిటీతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 19 నుండి 30 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అలాగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి, మాజీ చైర్మన్లు బాల్ రెడ్డి, హనుమంత రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి ప్రధాన అర్చకులు పాండుశర్మ పాంబండ ఆలయ కమిటీ కమిటీ సభ్యులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 16-3-2025


# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

### బీఎస్పీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు మాధ రమేష్

### మున్సిపాలిటీ అధ్యక్షులు కత్తుల పరమేష్



**చౌటుప్పల్, మార్చి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ బస్ స్టాప్ ఆవరణంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు మాధ రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు కత్తుల పరమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఎస్పీ, దళిత ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజన సమాజాన్ని ఏకం చేయడం కోసం సైకిల్ యాత్రను చేపట్టాడన్నారు. బహుజన రాజ్యాన్ని స్థాపించి, దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ఒక మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాం పోరాటాలే స్ఫూర్తి అన్నారు. తెలంగాణాలో రాబోయేది బహుజనుల రాజ్యమే అన్నారు. బహుజనులు రాజ్యాధికారం సాధించడంతోనే వారి బతుకులు మారుతాయని నిరూపించిన వ్యక్తి కాన్షీరాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మస్కు ఉదయ్, గడ్డమీది బాబురావు, సుక్క సుదర్శన్, ఎర్రోళ్ల ఇస్తారీ, మాధ యాదగిరి, సయ్యద్ రియాజ్, తదితరులు పాలుగోన్నారు.



# చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం

### ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య

### ఐ ఎన్ టి యు సి పురపాలక అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్

**చౌటుప్పల్, మార్చి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంఘమైన చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు స్థలం కేటాయించడం కోసం స్థానిక తహశీల్దార్ పి హరికృష్ణకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా జాతీయ రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా కొన్ని దశాబ్దాలుగా చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. రోడ్డు సడలింపు లో భాగంగా వ్యాపారస్తుల దుకాణాలను తొలగించడం పట్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా బస్టాండ్ ఆవరణంలోనైనా, మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలోనైనా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నైన చిరు వ్యాపారులకు స్థలం కేటాయించాలని స్థానిక తహశీల్దార్ పి హరికృష్ణ ను కోరారు. దీని పట్ల సానుకూలంగా స్పందించి తొందర్లోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఐ ఎన్ టి యు సి పురపాలక అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్ పాషా చిరు వ్యాపారుల కార్మిక సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, వలిగొండ బిక్షం, పింజర వినోద్, శివ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. కమలాపురం,కొత్తమల్లూర్, వాడగూడెం,బాలన్నగూడెం గ్రామాలలోని బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ,గ్రంధాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ , పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,కాకులమర్రి ప్రదీప్ రావు,కర్రీ శ్యాంబాబు,కూర్బన్ఆలీ,కొమరం రాంమూర్తి ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుడివాడ శ్రీహరి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రైనేజీలకు గత కొన్ని సంవత్సరాలుగా నిధులు రావడం లేదని, పీబీ, సూర్య నగర్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారనీ ఎండి దృష్టికి తీసుకువచ్చారు. పెరిగిన జనాభా కి అనుగుణంగా డ్రైనేజీ పైపులు లేవని అంతేకాకుండా సంతోషిమానగర్, సుధా నగర్, ఆఫీసర్స్ కాలనీ, నెహ్రూ నగర్, హనుమాన్ నగర్ లాంటి కాలనీలలో కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని గతంలో కూడా ఈ సమస్య గురించి ఎండి వద్దకు వచ్చినా కూడా పరిష్కారం అవ్వలేదని కార్పొరేటర్ ఎండి కి గుర్తు చేశారు. ఈసారి నిధులు ఇచ్చి సమస్యని పరిష్కారం చేయాల్సిందిగా కార్పొరేటర్ కోరారు. ఇందుకు అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ ధీమాను వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై స్పందించే సంఘం. టీడబ్ల్యూజేఎఫ్

### భద్రాచలం శాసనసభ్యులు వెంకట్రావు... జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 15:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో జర్నలిస్ట్ ఫెడరేషన్ బలంగా ఉందని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట్రావు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ జర్నలిస్టుల సంఘం చాలామంది జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయని అన్నారు.ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం ఉండకుండా ప్రజల పక్షం, పాత్రికేయుల పక్షం ఉండాలన్న లక్ష్యంతో ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ జర్నలిస్టు యూనియన్ గా బలపడుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో కంటే ఈసారి ఫెడరేషన్ సభ్యత్వం రెట్టింపు కావాలని ఆయన సూచించారు.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఏఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు డి.రవికుమార్, జిల్లా నాయకులు మధులిక,కటారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ముదిరాజ్ కమిటీ ఎన్నిక..!



పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోకమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని తూర్పు వాడ పెద్దమ్మ ఆలయంలో శనివారం ముదిరాజ్ కుల పెద్దమనిషి, పెద్దమ్మ ఆలయ చైర్మన్ ఎన్నిక కుల బాంధవుల సమక్షంలో నిర్వహించారు. కుల పెద్ద మనిషిగా సోప్పరి సంతోష్ కుమార్, పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా అనవేన సదయ్యలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుల పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంతోష్, సదయ్య మాట్లాడుతూ.. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, ముదిరాజ్ కుల బాంధవుల్లో ఓ ఒక్కరికి సమస్య వచ్చిన వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. తమ పై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముదిరాజ్ కులాబాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చొప్పరి తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ పోలుదాసరి కొమురయ్య, కార్యదర్శి చొప్పరి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, మాజీ ఆలయ చైర్మన్ చొప్పరి లింగయ్య, అనవేన భూమయ్య, దండేపెల్లి రాజయ్య,చొప్పరి భీంరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తాం: సీపీ సుధీర్ బాబు

### ఘనంగా ఆర్.కె.ఎస్.సి నాలుగవ వార్షిక జనరల్ బాడీ సమావేశం




**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నేరేడ్మెట్లోని రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీల ప్రతినిధులు మరియు పలువురు డీసీపీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్.కె.ఎస్.సి ని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను మరియు విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు మరియు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చుని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ఫ్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్.కె.ఎస్.సి జనరల్ సెక్రటరీ రఘువీర్ సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. రాజంబాల్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన బ్యాలెన్స్ షీట్ను చదివి వినిపించారు. జాయింట్ సెక్రటరీలు ఈ సంవత్సరం ఆర్.కె.ఎస్.సి సంస్థ తరఫున చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ , డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ , డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, అరెకేస్సీ వైస్ చైర్మన్ పిసుధాకర్ , ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు సేఫ్టీ %డ% సెక్యూరిటి ఫోరమ్ శ్రీ వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్, ఉమెన్స్ ఫోరం డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ మిస్టర్ శివ కరాడి సీనియర్ కన్సల్టెంట్ ఇన్ఫోసిస్, ట్రాఫిక్ ఫోరమ్ శ్రీనివాస్ ,శ్రీనివాస టూర్స్ %డ% ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్ మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలో ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు ముస్లిం మత పెద్దలు ఆలయ ఉత్సవ కమిటీకి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో షాబుద్దీన్ హచ్ కమిటీ సభ్యులు షర్ఫుద్దీన్ మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖలీల్ సిరాజ్ బురాన్ అహ్మద్ అబ్బాస్ యాకూబ్ సఫాన్ ఉస్మాన్ ఆదిల్ ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం మిమ్మల్ని మోసం చేశారు

## ప్రభుత్వంతో మాట్లాడి తమకు న్యాయం చేయండి

## మధుయాష్కీగౌడ్ తో బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీ వాసూలు

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్:** జీవో నెం.118 పేరిట పనికిరాని కాగితాన్ని చేతులో పెట్టి బి.యన్.రెడ్డి నగర్ వాసులను మోసం చేశారని, ఇప్పటికీ అదే జీవోను ఇప్పిస్తామంటూ మోసపు మాటలు చెప్పటం విడ్డూరంగా ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్ -3 లోని హెచ్ఎండిఏ పార్క్, బి.యన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద పార్కును సందర్శించారు. మార్నింగ్ వాకర్స్ ను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జీవో నె%శీ%.118 ద్వారా తాము మోసపోయామని, భూ ఆక్రమణదారులలాగా చూపిస్తూ గత ప్రభుత్వం, అప్పటి ప్రజాప్రతినిధులు మాకు కన్వీనియన్స్ డీడ్ ను అందజేశారన్నారు. భవనాల రెగ్యులరైజేషన్ అని చెప్పి, ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేశారని, మా భవనాలకు విలువ లేకుండా పోయిందని, లోన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారసులకు ఆ ఆస్తిని బదలాయింపునకు కూడా వీలు లేకుండా ఉందన్నారు. మాకొద్దు ఈ తప్పుల తడక కన్వీనియన్స్ డీడ్ అని నినదించారు. నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ నుంచి తొలగించేలా ప్రభుత్వంతో మాట్లాడాలని మధుయాష్కీని కాలనీ వాసులు కోరారు. తమ సమస్య పరిష్కరిస్తే మధు యాష్కీ ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ భూ అక్రమణా దారుల్లాగా పేర్కొంటూ అప్పటి సీఎం ఫోటోలు పెట్టి కన్వియన్స్ డీడ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. చట్టపకారం అది ఎక్కడా చెల్లదు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హడావుడిగా జీవో నె%శీ%.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జీ వో ద్వారా మళ్లీ కన్వినియెన్స్ డీడ్ లు ఇప్పిస్తానని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మంత్రి, కలెక్టరుతో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మలాగా మాజీ సీఎం ఫోటో తో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా, మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని, సీఎంను కలిసే కంటే ముందే కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దామని అన్నారు. కొందరు నాయకుల్లాగా పలుమార్లు సీఎంను, మంత్రిని కలిసి కేవలం ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవడం తనకు ఇష్టం ఉండదని, పరిష్కార దిశ గా ఈ విషయంపై కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



పార్కులు రోజు తెరుచుకుని ఉంటాయి కళ్ళు తెరిచి చూడండి

బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ -3 కాలనీలో హెచ్ఎండిఏ నిర్మించిన పార్కును, బి.ఎన్.రెడ్డి నగర్ ఆడిటోరియం వద్ద ఉన్న పార్కును మధుయాష్కీ సందర్శించారు. పార్కులను ప్రజలు వినియోగించుకుంటున్న తీరును తెలుసుకున్నారు. తాళాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారా ? అని అడగగా, అలా ఏమీ లేదని, రోజూ పార్కుల్లో వాకింగ్ చేసుకుంటున్నట్లు వివరించారు. పార్కులను తెరవడం లేదంటూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండించారు. ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకుంటే ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడడం విడ్డూరం అని మధుయాష్కీ పేర్కొన్నారు. వాటిని అధికారికంగా ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సూచన మేరకు మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవం చేసినా, కొంత ఆలస్యమైనా, ప్రజల వినియోగానికి ఎక్కడ ఇబ్బందులు లేవని, పార్కుల్లో స్వేచ్ఛగా ప్రజలు రోజూ వినియోగించుకున్నారన్నారు. పార్కుల్లో ప్రజలు వాకింగ్ చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కళ్ళు తెరిచి చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుట%శీ% సదాశివుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, ఆయా డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నేత గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్ పటేల్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేవీయన్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, స్వర్ణ మాధవి, వింజమూరి శ్రావణ్ రెడ్డి, కోటగిరి శ్రీనివాస్ , గుర్రం చంద్రశేఖర్ గారు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, ధనరాజ్, ప్రదీప్ రెడ్డి గారు, దామోదర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## చింతకింది రాములు మరణం బాధాకరం

### వారి మృతదేహని పూలమాల వేసి నివాళులర్పించి హార్దిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 15(క్రైమ్ మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చింతకింది రాములు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు హార్దిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మారగోని శంకర్ గౌడ్, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చావా సినిమాతో విధ్యార్థులకు దేశభక్తి, హిందూ ధర్మంపై అవగాహణ కలుగుతుంది






**సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్):**

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : విధ్యార్థులకు దేశభక్తి కలిగించడానికి తల్లిదండ్రులే కాక పాఠశాల ఉపాధ్యాయులు కూడా చావా సినిమా చూయించినప్పుడే ఛత్రపతి శావాజీ, శంభాజీల త్యాగనిరతి అర్థం అవుతుందని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్) పిలుపునిచ్చారు. శనివారం శంకర్ పల్లి సాయిబాబా టాకీస్ లో చావా సినిమాను విధ్యార్థినిలకు, మరికొందరికి సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో సినిమా చూయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరం పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్శితులై చావా లాంటి సందేశాత్మాక చిత్రాలను చూడండం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షణ్ ఉటేఖర్ డైరెక్షన్ లో దినేష్ విజాన్ సంపాదన కోసం కాకుండా సందేశం కోసం సినిమాను తెలుగులో డబ్బింగ్ చేస్తే శంకర్ పల్లి లో సాయిబాబా టాకీస్ లో 30 మంది కంటే ఎక్కువ ప్రేక్షకులు లేక పోవడం భాధాకరంగా ఉందన్నారు. ప్రేమ పేరిట వచ్చే సినిమాలను చూడడానికి ఎగబడే యువతరం ఇలాంటి గొప్ప వీరుని సినిమాను చూడ్డానికి థియేటర్ కు రాక పోవడం సిగ్గుచేటన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పూనెం రాంబాబు

వాజేడు, మార్చి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: నూగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. చర్ల మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. చర్ల, నూగురు వెంకటాపురం ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇర్పా శ్రీనివాసరావు ను ఎన్నుకొనగా, వైస్ చైర్మన్ గా వాజేడు మండలానికి చెందిన పూనెం రాంబాబు ను నియమించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో వాజేడు, వెంకటాపురం, చర్ల తదితర మూడు మండలాలు ఉండగా వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు జిల్లాలో కొనసాగుతుండగా, చర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో వాజేడు మండలం నుండి ముగ్గురికి చోటు కల్పించారు. బి.చంద్రయ్య, ఆలం సత్యనారాయణ, పోశెట్టి గౌరయ్య లు పాలకవర్గం మెంబర్లుగా ప్రమాణస్వీకారం చేశారు.





## బీఆర్ఎస్ పార్టీ తరపున లక్కిశెట్టి ఏసు కుటుంబానికి ఆర్థిక సహాయం

వాజేడు, మార్చి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: మండలంలోని సుందరయ్య కాలనీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అనారోగ్యంతో అకాల మృతి చెందగా శనివారం వారి స్వగృహంలో దశదినకర్మలకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు పార్టీ తరపున 8 వెల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాయం జానకిరమణ, నాంపల్లి లక్ష్మీనారాయణ, ముత్తేబోయిన గిరిబాబు, మొడెం నాగరాజు, పొడపాటి ముత్తయ్య, దనిశెట్టి కేదారేశ్వర్, ముత్తేబోయిన శ్రీను, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలస కూలీలకు వడదెబ్బ పై అవగాహన



వాజేడు, మార్చి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: మిర్చి తోటలలో పనిచేస్తున్న వలస కూలీలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోగల వలస కూలీలకు వడదెబ్బ తగిలినప్పుడు లక్షణాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. వడదెబ్బ తగిలినప్పుడు లక్షణాలు తలనొప్పి, జ్వరం, కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు, తికమక కావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మూత్రం పసుపు రంగులో రావడం వంటి లక్షణాలతో చర్మం మీద ఎటువంటి చెమట లేకుండా చర్మం ఎర్రగా కందిపోయి ఉంటే వెంటనే వడదెబ్బ అని గుర్తించి దగ్గరలో ఉన్న వైద్య కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకోవాల్సిందిగా వలస కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ వేణుగోపాలకృష్ణ, ఎంఎల్ హెచ్ పి.నవీన్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మూతబడిన శివాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించిన యువకులు

వాజేడు, మార్చి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నాగారం గ్రామంలో 1976లో శివాలయాన్ని నిర్మించారు. ఈ శివాలయం పదహారేళ్లగా మూతపడడంతో ఆలయం చుట్టూ ప్రక్కల పిచ్చి మొక్కలు, భారీ వృక్షాలు, చెత్తా, చెదారంతో అపరిశుభ్రతగా ఉండడంతో నాగారం గ్రామానికి చెందిన యువకులు శుభ్రం చేసేందుకు శనివారం శివాలయంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. 50 ఏళ్ల చరిత్ర కలిగిన శివాలయం మూతపడటంతో పదహారేళ్లుగా శివరాత్రి రోజున కళ్యాణానికి నోచుకోవడం లేదని, ఇకనైనా దేవాదాయ శాఖ, అధికారులు చొరవ తీసుకొని ఈ ఆలయాన్ని తెరిపించాలని గ్రామస్తులు, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఓలేటి పవన్, మాసారపు అశోక్, ఎస్ కే సన్ని, బద్దెల నాగేంద్ర, దేవులపల్లి హరిబాబు, ముత్యాల చందు, తంగేళ్లపల్లి సిద్దు, చింత శ్యామల, పోలిశెట్టి రోహిత్, ఓలేటి జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర ఎంటమాలజీ ఏడి నాగయ్య

వాజేడు, మార్చి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఎంటమాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య శనివారం సందర్శించారు. వైద్యశాలలో వైద్య సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ల్యాబ్ లో రికార్డులను పరిశీలించారు. జంగాలపల్లి గ్రామంలో వలస కూలీలలో ఒక వ్యక్తికి మలేరియా పాజిటివ్ రావడంతో వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకోని, మిగిలిన వారికి కూడా ఆర్డిటి పరీక్షలు చేసి, దోమల మందు పిచికారి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజల, వలస కూలీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆశా కార్యకర్త రోజు విడిచి రోజు గ్రామంలో సందర్శించాలని, ఆశ కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ తరుణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెచ్ఈఓ అజయ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఎల్ టి మురళి, ఆశా కార్యకర్త లక్ష్మి, తదితరులు ఉన్నారు.





# హైపర్‌లూప్ ట్రైన్ రాబోతుంది

## బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్

## ప్రయోగాత్మక దశలో ప్రాజెక్టు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్ట్‌ను సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు. చెన్నై ఐఐటీ ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వీనీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధన్యాతను ఇస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది.



# వాస్తవాలు చెబితే బీఆర్ఎస్ తట్టుకోవడం లేదు

## అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్దం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

# డంపింగ్ యార్డు రద్దు కోసం ఆందోళన

## 39వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

సంగారెడ్డి,మార్చి15(ఆర్ఎన్ఎ):39 రోజులుగా డంపింగ్‌యార్డు రద్దుపై ఆందోళనలు, నిరహారదీక్షలు చేస్తున్న సర్కారు స్పందించకుండా మౌనంగా ఉందని రైతు జేఏసీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ అధికారులు రాంకీ సంస్థచే ఏర్పాటు చేయిస్తున్న డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని చేస్తున్న రిలేనిరహారదీక్షలు గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారానికి 39వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో కానుకుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. నల్లవల్లిలో రైతు మహిళా సంఘాల సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. కొత్తపల్లిలో గ్రామయువకులు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుమ్మడిద మండల వ్యాప్తంగా 13 గ్రామాల ప్రజలు, అఖిలపక్షాల పార్టీల నాయకులు, అన్ని కులసంఘాలు, యువజన సంఘాలు డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల ప్రజల ఓపికను పరీక్షించోద్దని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర సర్కారు, జిల్లా యంత్రాంగం స్పందించి డంపింగ్‌యార్డును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పుట్ట నర్సింగ్‌రావు, మందభాస్కర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నక్క వెంకటేశంగౌడ్, కాలకంటి రవీందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మంద బలరాంరెడ్డి, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి ఆంజనేయులు, కొరివి సురేశ్, మన్నెరామకృష్ణ, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రాజుగౌడ్, రైతు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జన జీవనంలోకి మావోయిస్టులు

## భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహ పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు.

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిన

## చేసిన అభిశృద్ధి పనులే గెలిపిస్తాయి

## మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

# తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది

## పదవుల కోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్: హరీష్ రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కోట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. ÷గ్గా÷శిఇ గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్టాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు.కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

# భానుడు భగభగలు..

## రోజురోజుకూ మండిపోతున్న ఎండలు

## పలు జిల్లాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రలు నమోదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ - యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం:- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి.. స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# మురుగునీటి దుర్గంధం తో ఇస్లాంపూర ప్రజలు ఇబ్బందులు..!





**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పట్టణ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఇస్లాంపూర లో గత కొన్ని రోజు లుగా మురికి కాలువలు దుర్వాసనతో బాధపడుతున్న మహిళలు చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువల లో మట్టి తీసి నెలలు గడుస్తున్న మళ్లీ తొలగించడం లేదు మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు మహిళలకు చిన్న పిల్లలకు చాలా ఇబ్బందికరంగా దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి రోగాల భారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మాడ్గులలో నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ

**మాడ్గుల మార్చి 15 ( క్రైమ్ మిర్రర్ ):**మాడ్గుల మండల కేంద్రంలో 14వ విడత మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ నామమాత్రంగా నిర్వహించినట్లు మండలంలోని ఆయా గ్రామాల ఉపాధి హామీ కూలీలు ఆరోపించారు.నిబంధనల ప్రకారం 33 గ్రామపంచాయతీలలో ఒకరోజు ముందు గ్రామాలలో దండోరా వేయించి కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా కృషి చేయవలసిన ఉపాధి హామీ అధికారులు తమకేమీ పట్టదు అన్నట్లుగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటో అంత చుక్కాడం లేదని ఉపాధి హామీ కూలీలు గుసగుసలాడడం కోస మెరుపు.గత వారం రోజులుగా నిర్వహించిన గ్రామాలలోని గ్రామసభలు కూడా అంతంత మాత్రమే అని ఉపాధి హామీ కూలీలు,ఆరోపిస్తున్నారు.గత సంవత్సరం మార్చి నుండి చేసిన పనులపై శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావేదిక సభ మామ అనిపించుకోవడం తప్ప ఈ సామాజిక తనికి సభ వలన ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై సంబంధిత ఉన్నత అధికారులు చొరవ చూపి గత సంవత్సర కాలం నుండి ఉపాధి హామీ పనులలొ జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ బి.శరత్‌చంద్ర




గండిపేట్(క్రైం మిర్రర్): పారిశుధ్య పనులు నిర్వహించే సమయంలో కార్మికులు శ్రద్ధగా చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. శనివారం ఉదయం 6 గంటలకు 13వ డివిజన్‌లోని పీరంచెరువులో, 14వ డివిజన్‌లోని హర్షహైట్స్‌లో, 15వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీలలో అండర్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామంజులు, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న ఏసీఎఫ్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్(ఏసీఎఫ్) కార్యనిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వెస్టెండ్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. మీ పేరు, కాలనీ పేరు, కాలనీ అసోసియేషన్‌లో హోదా, బృందంలో చేరడానికి కారణం, వృత్తి, ఏవైనా ఇతర సంబంధిత వివరాలతో 7 గంటలోపు నమోదు చేసుకోవాలన్నారు.

## ఆస్తిపన్ను వసూలు టార్గెట్‌ను పూర్తి చేయాలి

**రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్**




గండిపేట్(క్రైం మిర్రర్): ఆస్తిపన్ను వసూలులో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్తిపన్నును మార్చి 31వ తేదీలోపు తమ టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఆస్తిపన్నులో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా కార్యాలయానికి వచ్చి వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గుడ్ మార్నింగ్ మణికొండలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం మై హోమ్ అవతార్, హోల్ మార్క్ విసినియా అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలపై దృష్టిసారించారు. హెవీ ట్రక్కులు తిరిగిన కారణంగా రహదారి అధ్వాన స్థితిలో ఉన్నదని, ఇక్కడ ప్రతి రోజు 30 స్కూల్ బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. మున్సిపాలిటీ వారు తక్షణమే స్పందించి ఇక్కడ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సంబంధించిన కాండూట్ పై నుంచి మురుగు నీరు ప్రవహిస్తుందన్నారు. దీనివల్ల రాబోయే కాలంలో గండిపేట నుంచి వచ్చే మంచినీరు కలుషితమైయ్యే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకప్పుడు శుద్ధమైన మంచినీరు, చేపల కేంద్రంగా ఉన్న ముష్కిన్ చెరువు కలుషితమై దుర్గంధం వెలజలుతూ అన్యక్రాంతం అవుతుందన్నారు. హైడ్రా డిపార్ట్‌మెంట్, మెట్రో డెవలప్‌మెంట్ ఆథారిటీ వారు తక్షణమే స్పందించి ముష్కిణ్ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లు నిర్ధారించి ఆ ప్రాంతాన్ని సుందరీకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఉపేంద్రనాథ్‌రెడ్డి, కిరణ్ యాలాల, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్, కందాడ ప్రవీణ్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్స్ వాసులతో సమావేశం

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ పరిధిలోని హోల్‌మార్క్ విసినియా నివాసితులు గౌతమ్‌కృష్ణారెడ్డి, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రావు, జైపాల్‌రెడ్డి, సాయి, ఆదినారాయణ, కవిత, రాధిక, నందన, మనోహర్, నిరంజన్, శ్రీకాంత్, మైహోమ్ అవతార్ నివాసితులు నారాయణ, సుబ్బారెడ్డి, శ్రీధర్, రవి, మైధిలి, సుమిత్ ఇరు కమ్యూనిటీ ప్రజలు, సీనియర్ సిటిజన్స్ అపార్ట్‌మెంట్ వారు నిర్వహించిన సమావేశంలో ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు పిలవడం జరిగింది. ఈ సందర్భంగా గడిచిన మూడు సంవత్సరాలుగా ఈ అపార్ట్‌మెంట్స్‌కి దగ్గరగా ఉన్న రెడిమిక్స్ ప్లాంట్‌ను మూసివేయాలని పలుమార్లు అధికారులకు అనధికారులకు పలుమార్లు అవిన్నవించుకున్నప్పటికి ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం చాలా శోచనీయమన్నారు. ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుల చోరవతో రెండు రోజుల క్రితం హైకోర్టు రెడిమిక్స్ ప్లాంటును మూసివేయాలని తీర్పు వెలువరించిన దరిమిల్లా స్థానికులు హర్షం వ్యక్తపరిచారు. ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో నివసిస్తున్న ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ది సిటిజిన్ కౌన్సిల్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రాంత ప్రజానీకానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించినందుకు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలిపారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న అద్వానంగా ఉన్న రోడ్డు, పరిశుభ్రత సమస్యలను కూడా పరిష్కరించడానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి,

# నత్నయపల్లి లో నాటు తుపాకుల హోల్.. చల్..!

**ఎనిమిది మంది అరెస్ట్ తుపాకులు సీజ్**

**ఫారెస్ట్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు**

**వన్యప్రాణులకు హాని తలపెడితే కఠిన చర్యలు ఫారెస్ట్ అధికారి అరవింద్**






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 15 :**నర్సాపూర్ అటవీ ప్రాంతంలో చట్ట విరుద్ధంగా నాటు తుపాకులు కలిగి వన్యప్రాణులను వేటాడేందుకు ప్రయత్నిస్తున్న 8 మంది వ్యక్తులను ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.మెదక్ జిల్లా నర్సాపూర్ ఫారెస్ట్ పరిధిలోని నత్నయపల్లి అడవి ప్రాంతంలో గత కొంతకాలంగా నాటు తుపాకుల తొ సంచరిస్తూ వన్య ప్రాణులను వేటాడు తున్నట్టు అటవీ అధికారులు దృష్టికి వచ్చింది. కొంతమంది వ్యక్తులు నాటు తుపాకులతో సంచరిస్తూ వన్యప్రానులను వేటాడుతున్నారన్న సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు శనివారం నాడు వలపన్ని 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు. నర్సాపూర్ ఎఫ్ఆర్ఓ అరవిందు తెలిపిన వివరాల ప్రకారం నత్నయపల్లి చుట్టుపక్కల గ్రామాల్లోని ఎనిమిది మంది వ్యక్తులు శనివారం నాడు అడవిలోకి ప్రవేశించి నాటు తుపాకులు ధరించి వన్యప్రాణులను వేటాడేందుకు వెళుతున్న క్రమంలో తమ సిబ్బందితో కలిసి వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై ఫారెస్ట్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన ఫారెస్ట్ నిబంధన ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.